క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న గంగాధర్‌రావు

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు కందికంటి అంజయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బచ్చుపల్లి భుజంగరావు, గొడ్డేటి సైదులు, చింతల శ్రీను, గునగంటి సురేష్, పూల శ్రీకాంత్, గుండాల సోమయ్య, బొల్లెద్దు లక్ష్మయ్య, కందికంటి లింగయ్య, గాదరి రాఘవులు, బొల్లెద్దు అంజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

నల్లగొండ: స్నేహ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని రెడ్‌క్రాస్ భవన్‌లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ యాస సరళ, నాగిరెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వేమారెడ్డికి నివాళి

కేతేపల్లి: మండలంలోని ఇనుపాముల గ్రామ పంచాయతీ పరిధి రాయపురం గ్రామానికి చెందిన బత్తుల వేమారెడ్డి(70)అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. వేమారెడ్డి మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ నాయకుడు దైదా రవీందర్ వేర్వేరుగా సందర్శించి నివాళులర్పించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్, బత్తుల సంజీవరెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు

నల్లగొండ టౌన్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్‌ఎఫ్‌ఐ ప్యానెల్ విజయం సాధించడంపై ఆదివారం నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంబంపాటి శంకర్, బొట్టు శివ కుమార్, నవదీప్, కిరణ్, జోసెఫ్, స్పందన, సిరివెన్నెల, పల్లవి, మధు, శంకర్, సంపత్, సన్ని, విఘ్నేష్, వర్షిత్, చందు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి



మాట్లాడుతున్న పులి లక్ష్మయ్య

రామగిరి(నల్లగొండ): ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ గోవర్ధన్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

తిప్పర్తి: మండలంలోని గంగన్నపాలెంలో సీపీఎంకు చెందిన గంటికంపు రమణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం గంగన్నపాలెంలో సీపీఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యుడు నన్నూరి వెంకటరమణారెడ్డి పాల్గొని రమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి మన్నెం భిక్షం, భీమగాని గణేశ్, రాములు, శ్రీను, పుల్లెంల శ్రీకర్, జంజరాల సైదులు, గాదె నర్సింహ, బొల్లు రవీందర్, బొట్లు శివ కుమార్, పాపయ్య, వేణు, రామకృష్ణ, రవి చంద్రకళ, లింగయ్య, సైదులు, శివ, వెంకటయ్య పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందజేత

చౌటుప్పల్ రూరల్: పంతంగి గ్రామానికి చెందిన వాయిద్య కళాకారుడు బుడ్డా విజయ్‌కుమార్ గుండెపోటుతో ఇటీవల మరణించాడు. సహచర వాయిద్య కళాకారులు కీ బోర్డు ప్లేయర్ వేణు,ఓర్సు గిరి,రిథమ్ ప్యాడ్ ప్లేయర్ హమీద్‌లు లక్ష రూపాయల విరాళాలు సేకరించారు. ఆ డబ్బును విజయ్‌కుమార్ కూతురు హరిత పేరున పోచంపల్లి అర్బన్ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ పత్రాన్ని ఆదివారం హరితకు అందజేశారు.

వెలవెలబోతున్న ‘సన్నాల’ కేంద్రం

- తిప్పర్తి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు
- నేటికీ బస్తా కూడా రాని సన్నరకం ధాన్యం
- బోనస్ ప్రకటించినా రైతుల అనాసక్తి



తిప్పర్తి మార్కెట్‌లో సన్నరకం ధాన్యం కొనుగోలుకు కేటాయించిన ప్రదేశం



ధాన్యం రాకపోవడంతో షెడ్డులో ఖాళీగా కూర్చున్న సిబ్బంది

తిప్పర్తి : రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యం, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం సన్నధాన్యం అమ్ముకున్న రైతులకు రూ 500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగా ప్రత్యేకంగా తిప్పర్తి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా దొడ్డు ధాన్యం కొనుగోలు చేయడానికి తిప్పర్తి మండల వ్యాప్తంగా 15 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో 7, ఐకేపీ ఆధ్వర్యంలో 8 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

కేంద్రం ఏర్పాటుచేసి 15 రోజులు..

తిప్పర్తిలో సన్నధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి సుమారు పదిహేను రోజులు గడుస్తోంది. అయినా నేటికీ ఒక్క బస్తా సన్నధాన్యం కూడా కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకురాలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సన్న ధాన్యం విక్రయిస్తే బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రైతులు కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించడానికి ఆసక్తి చూపడం లేదు.

ఆసక్తి చూపని అన్నదాతలు

ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించినప్పటికీ రైతులు సన్నధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి ఆసక్తి చూపించడంలేదు. సన్నధాన్యం మిల్లర్ల వద్ద తేమ శాతం 30–40 వచ్చినా క్వింటాలుకు రూ.2500 నుంచి రూ.3వేల వరకు చెల్లిస్తున్నారు. అదే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 17 శాతం తేమ ఉంటే రూ.2300 మద్దతు ధర, రూ.500 బోనస్ చెల్లిస్తున్నారు. అయితే సన్నధాన్యం ఆరబెడితే ఎక్కువ తరుగు పోతోందని, బోనస్ కంటే ఎక్కువగా నష్టం జరుగుతోందని రైతులు పేర్కొంటున్నారు.

50 శాతం వరి కోతలు పూర్తి

మండల వ్యాప్తంగా సుమారు 12వేల ఎకరాల్లో రైతులు సన్నధాన్యం సాగు చేశారు. మండలంలో వరి కోతలు ఇప్పటికే 50 శాతం మేర పూర్తయ్యాయి. రైతులు తమ సన్నధాన్యాన్ని మిర్యాలగూడ పట్టణ పరిసరాల్లోని మిల్లుల్లో విక్రయిస్తున్నారు. మిగిలిన రైతులు కూడా బహిరంగ మార్కెట్‌లో సన్నధాన్యం అమ్మడానికి ఆసక్తిగా ఉన్నారు.

రెండు ట్రాక్టర్లకు ఒక ట్రాక్టర్ అవుతోంది



రెండు ట్రాక్టర్ల సన్న ధాన్యం ఆరేసరికి ఒక ట్రాక్టర్ ధాన్యం మాత్రమే అవుతోంది. సన్నధాన్యం ఆరబెడితే రైతు నష్టపోతున్నాడు. కనుక ప్రభుత్వం మిల్లర్ల ద్వారానే బోనస్‌ఇవ్వాలి. రైతులు పండించిన అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలి. మిల్లర్ల వద్ద సన్న ధాన్యం క్వింటాలుకు రూ.2500 ఇస్తున్నారు. తేమ శాతం కూడా చూడడంలేదు.

– గోలి వెంకట్‌రెడ్డి, రైతు, తిప్పలమ్మగూడెం

సన్నధాన్యం కోతలు పూర్తి కాలేదు

తిప్పర్తి మండలంలో ఇంకా సన్నాల వరి కోతలు జరుగుతున్నాయి. రైతులు తమ ధాన్యాన్ని ఇంకా మార్కెట్‌కు తీసుకురాలేదు. వానాకాలం సీజన్‌లో మండల వ్యాప్తంగా 12వేల ఎకరాల్లో రైతులు సన్నాలు సాగుచేశారు. దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు మండలంలో 15 కేంద్రాలను ఏర్పాటు చేశాం. కాంటాలు వేగవంతంగా జరుగుతున్నాయి. సన్నధాన్యం ఇంకా రావాల్సి ఉంది.

– సన్నిరాజు,ఏఓ, తిప్పర్తి

రైతులు ఆసక్తి చూపించడంలేదు

తిప్పర్తిలో సన్నధాన్యం, దొడ్డు ధాన్యం రెండు కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ఏర్పాటు చేశాం. సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడానికి రైతులు ఆసక్తి చూపించడంలేదు. రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులు మాత్రం సన్నధాన్యం ఆరబెడితె తూకంలో తేడా వస్తోందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

– పాలిశెట్టి భిక్షమయ్య, పీఏసీఎస్ సీఈఓ, తిప్పర్తి

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



చండూరు : సత్యం గౌడ్‌ను సన్మానిస్తున్న గూడూరి నారాయణరెడ్డి

చండూరు: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరి నారాయణరెడ్డి కోరారు. ఆదివారం చండూరు పట్టణంలో పార్టీ సభ్యత్వ నమోదుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా చండూరు పట్టణంలో నూరుశాతం సభ్యత్వాలు చేసిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్‌ను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, బీజేపీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి, తడకమల్ల శ్రీధర్, పర్సబోయిన శ్రీను, ఇరిగి కుమార్, కిరణ్‌శెట్టి, పూల వెంటేషం, బోయపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి: మండల కేంద్రానికి చెందిన జటంగి ముత్తయ్య కూతురు లలిత అనారోగ్యం బారిన పడడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె అత్యవసర వైద్య ఖర్చుల కోసం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. బీరం జాన్‌రెడ్డి, మట్టి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్ పోలీసుల డిమాండ్లు నెరవేర్చాలి

నల్లగొండ: బెటాలియన్ పోలీసుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని తెలంగాణ మట్టి మనిషి వి.పాండురంగారావు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఆందోళన చేస్తున్న పోలీస్ కుటుంబాలను వేధించవద్దని, వారి ఉద్యోగాలు తొలగించవద్దని కోరారు. తెలంగాణ ప్రత్యేక పోలీస్ బలగాల కుటుంబసభ్యులు చేస్తున్న ఆందోళన న్యాయమైందని, ప్రజలు వారికి మద్దతు ఇవ్వాలని కోరారు.

31న దీపావళి జరుపుకోవాలి

రామగిరి (నల్లగొండ): దీపావళి పండుగ ఈ నెల 31న జరుపుకోవాలని అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లా వేణుగోపాల్‌రావు తెలిపారు. 30వ తేదీ నరక చతుర్దశి ఉంటుందని, తర్వాతి రోజు గురువారం దీపావళి పండుగ, ధన లక్ష్మీ పూజలు చేసుకోవాలన్నారు. నవంబర్ 1న కేదారేశ్వర వ్రతం, నోములు ఆచరించాలన్నారు.

వైభవంగా హనుమాన్ కల్యాణం



సువర్చలా హనుమాన్ కల్యాణ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : లోక కల్యాణార్థం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరం ఆవరణలో దేవతామూర్తుల కల్యాణంలో భాగంగా ఆదివారం శ్రీ సువర్చలా హనుమత్కల్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. ముందుగా ప్రభాత సేవ వేదపారాయణం, తరంగములు, త్యాగరాజ కీర్తనలు సుందరకాండ పారాయణం, మహాలింగార్చన, సూర్యనమస్కారముల వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. శ్రీ సత్యసాయి మందిరం అధ్యక్షుడు గర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, సత్యసాయి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట్రావ్, జిల్లా అధ్యక్షుడు దేవరశెట్టి శ్రీనివాస్, మిట్టపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీ సదస్సు

చిట్యాల: బీసీల హక్కుల సాధన కోసం ఈ నెల 28న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బీసీ సదస్సును విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి చిట్యాల మండల అధ్యక్షుడు రావుల చిన వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. బీసీలకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, కుల గణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే అంశాలతో సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

నార్కట్‌పల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం 18వ పట్టణ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బివెల్లంల ప్రాజెక్టు త్వరలో పూర్తి చేసి నార్కట్‌పల్లి చెరువులోకి నీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో చింతపల్లి బయన్న, దండు రవి, కుమ్మరి శంకర్, అర్థం శ్రీను, నరేష్, కృష్ణ, వేణు, దుర్గయ్య, సైదులు, మారయ్య, అశోక్, సుగ్రీవులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

నకిరేకల్ : ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి జన్మదినం సందర్భంగా తాటికల్ వృద్ధాశ్రమంలో ఆదివారం ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌యాదవ్ వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఏకుల గణేశ్, శ్రీను, సింగరి శివ, చింటు, విజయ్ వినయ్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి టిప్పర్ బోల్తా



మర్రిగూడ చౌరస్తా వద్ద బోల్తాపడిన టిప్పర్

మర్రిగూడ : ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి టిప్పర్ బోల్తా పడిన సంఘటన శనివారం రాత్రి మర్రిగూడ చౌరస్తాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణరాయనపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో ఉపయోగిస్తున్న టిప్పర్ రాంరెడ్డిపల్లి నుంచి మర్రిగూడకు వస్తున్న క్రమంలో మర్రిగూడ చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఈ సందర్భంగా చౌరస్తాలోని రెండు 133/11 కేవీ విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టింది. అక్కడ ఉన్న పండ్లు, చెప్పుల దుకాణాలు ధ్వంసమయ్యాయి. దీంతో రాజాపేటతండా, వట్టిపల్లి గ్రామాలకు రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు విద్యుత్ సిబ్బంది ఆదివారమంతా శ్రమించారు. ఈ ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విద్యుత్‌శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కె.రంగారెడ్డి తెలిపారు.

‘సత్యవీక్షణం’ పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పెసర ప్రభాకర్‌రెడ్డి

నకిరేకల్ : విజ్ఞాన శాస్త్రంలో తత్వ శాస్త్రాన్ని మేళవించి రచించిన సత్య వీక్షణం పుస్తకం ఒక అద్భుతమైన ప్రయోగమని తెలంగాణ బయాలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పెసర ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నకిరేకల్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గెండెల శ్రీనివాస్ రచించిన సత్యవీక్షణం పుస్తకావిష్కరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గెండెల శ్రీనివాస్ సత్యాన్వేషణ కోసం చేసిన ప్రయత్నం అభినందనీయమన్నారు. అనేక సత్యాలను సోదాహరణంగా ఈ పుస్తకం వివరిస్తుందన్నారు. బయాలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు చిట్టిపోలు సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి సారంగి వెంకన్న, డాక్టర్ సాగర్ల సత్తయ్య, అర్రూరు జానయ్య, ముశం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం



శ్రీశైలంను సన్మానిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

మునుగోడు: ఉన్నత విద్య అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా కోళ్లఫాం ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందుతున్న మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రీశైలం అనే యువకుడిని సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఆదివారం ఘనంగా సన్మానించారు. శ్రీశైలం తన వ్యసాయ భూమిలో నాలుగేళ్ల క్రితం 12వేల కోళ్లతో ఏసీ కోళ్లఫాం ఏర్పాటుచేసుకున్నాడు. అనంతరం 40 వేల ఫామ్‌గా విస్తరించాడు. ఈ కోళ్ల ఫాం ద్వారా ఎంత ఆదాయం వస్తోంది అని అధ్యయం చేసేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వ్యాపారులు శ్రీశైలం ఫాం వద్దకు వస్తున్నారు. తహసీల్దార్ శ్రీనివాసులు కూడా తన స్వగ్రామమైనా సంస్థాన్ నారాయణపురం మండలం వాయిలపల్లి గ్రామం నుంచి మరి కొంతమందితో వచ్చి ఆ ఫామ్‌ను పరిశీలించారు. ప్రతి ఏటా రూ. 40 లక్షల ఆదాయం పొందుతున్నానని శ్రీశైలం చెప్పడంతో అతడిని తహసీల్దార్ అభినందించి శాలువాతో సన్మానించారు.

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి



వాటర్ ట్యాంకును పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

నకిరేకల్ : మున్సిపాలిటీ పరిధిలో గృహ యాజమానులు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్ కోరారు. నకిరేకల్ పట్టణంలోని 2వ వార్డు పద్మశాలి కాలనీలో ఆదివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. సాగర్ వాటర్ ట్యాంక్ వద్ద గేట్ వాల్వ్ పనిచేయడం లేదని, కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని, మురుగు కాల్వలు పూర్తిస్థాయిలో నిర్మించాలని కోరారు. కౌన్సిలర్ స్పందిస్తూ సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ రాచకొండ సునీల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

30న సదర్ ఉత్సవం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

రామగిరి (నల్లగొండ): నల్లగొండ పట్టణంలో ఈ నెల 30న జరగనున్న యాదవుల సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మద్ది శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో సదర్ ఉత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పిల్లి రామరాజుయాదవ్, ఎల్వీ యాదవ్, అల్లి సుభాష్‌యాదవ్, తరాల పరమేశ్ యాదవ్, గుండెబోయిన జానయ్యయాదవ్, గంగుల చందువంశీయాదవ్, బెల్లి నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు సిద్ధం కావాలి

కేతేపల్లి: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ఏకమై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ గోలి సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొప్పోలు గ్రామంలో నిర్వహించిన మాల మహానాడు మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కొప్పోలు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా మండల రవి, కో కన్వీనర్లుగా నాగెల్లి జానకిరాములు, చింతమళ్ల కిరణ్, కర్ర బాలయ్య, సిద్దమల్ల నరేందర్ ఎన్నికయ్యారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు మెరుగుమళ్ల భిక్షం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చింతమళ్ల లింగస్వామి, అప్పయ్య, సతీష్, సర్వయ్య పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

మర్రిగూడ : ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించడంతోపాటు విద్యార్థుల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు అన్నారు. ఆదివారం మర్రిగూడలోని అద్దె భవనాల్లో కొనసాగుతున్న బీసీ, ఎస్సీ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత భవనాలు నిర్మించేందుకు జిల్లా అధికారులకు విన్నవించానని తెలిపారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ కచ్చితంగా అందించాలని సూచించారు. ఆయన వెంట శ్రీరాములు, శ్రీను తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అంజన్‌రావు

బీజేపీ సభ్యత్వ నమోదు

చిట్యాల: గ్రామస్థాయిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌లు ముమ్మరంగా చేయించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య పేర్కొన్నారు. చిట్యాలలో ఆదివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చికిలంమెట్ల అశోక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుంటోజు నాగచారి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దండ శ్రీనివాస్‌రెడ్డి, సామ మహేందర్‌రెడ్డి, రాంచందర్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

చండూరు : హైదరాబాద్‌లోని ఆదిబట్లలో నవంబర్ 3న జరిగే ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆదివారం చండూరు, దోనిపాముల, తుమ్మలపల్లి గ్రామాల్లో ఆదివారం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మహా సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నేరెళ్ల లింగయ్యన్ రాజేష్, సుమన్, వెంకటేష్, ప్రశాంత్, రాజకుమార్, నర్సింహ, రవి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఒకరికి గాయాలు

మర్రిగూడ : రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరికి గాయాలైన సంఘటన మర్రిగూడ మండలంలోని సరంపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సరంపేటకు చెందిన రావుల అంతయ్య గ్రామం నుంచి శివన్నగూడకు వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం అంతయ్య వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంతయ్య కాలు విరగడంతో మర్రిగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న స్నేహితులు

శాలిగౌరారం: తమతోపాటూ చదువుకుని ఇటీవల మృతిచెందిన శాలిగౌరారం మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన చిరబోయిన మల్లయ్య, మొలుగూరి యల్లయ్య కుటుంబాలకు శాలిగౌరారం జెడ్పీ ఉన్నత పాఠశాల 2000–01 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు బాసటగా నిలిచారు. ఆదివారం సహచరుల ఇంటికి వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఒక్కో కుటుంబానికి రూ.30 వేల చొప్పున నగదు అందజేశారు.

నూతన కమిటీ ఎన్నిక

నకిరేకల్ : తెలంగాణ నాన్ గెజిటెడ్ యూనియన్ నకిరేకల్ తాలూకా సెక్టార్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, జిల్లా కార్యదర్శి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ.నరేష్, కార్యదర్శిగా కె.యాదగిరి, కోశాధికారిగా సౌజన్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రాజు, లక్ష్మయ్య, భాస్కర్, దశరథ పాల్గొన్నారు.



నూతన కార్యవర్గ సభ్యులు

నేడు ఉచిత వైద్య శిబిరం

మర్రిగూడ : శివన్నగూడలో కుమారస్వామి ఫిల్లింగ్ స్టేషన్ 2వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఓజోన్ ఆస్పత్రి వారి సహకారంతో సోమవారం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫిల్లింగ్ స్టేషన్ సూపర్‌వైజర్ లెంకలపల్లి పాపాచారి ఆదివారం తెలిపారు. వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలతోపాటు సమీప గ్రామాలవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీపీఎం కార్యదర్శిగా శ్రీశైలం

చౌటుప్పల్ రూరల్: మండలంలోని మందోళ్లగూడెం సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా కొండె శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సింగరాయచెర్వు కార్యదర్శిలుగా సప్పిడి రాఘవరెడ్డి, నీల అంజయ్య, పాపగళ్ల లింగస్వామి, మందోళ్లగూడెం శాఖ కార్యదర్శులుగా ఇట్టబోయిన శేఖర్,కొండె అంజయ్య,కూరెళ్ల సంజీవరెడ్డి,తూర్పుగూడెం శాఖ కార్యదర్శిలుగా బోరెం శ్రీనివాస్‌రెడ్డి,పిట్టల నర్సమ్మ తో పాటు మరో 26మందిని ఎన్నుకున్నారు.

ఎంపీ ‘చామల’ కు వినతి

శాలిగౌరారం: మండలంలోని పెర్కకొండారం గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నూక కిరణ్ నేతృత్వంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో హెల్త్ సబ్‌సెంటర్, కమ్యూనిటీ కల్చరల్ సెంటర్, పంట పొలాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాసర్ల మహేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, గజ్జి శంకర్, శివకృష్ణ, నాగరాజు, తారకరామ్, రాకేశ్, కిరణ్, సత్తిరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పెర్కకొండారం గ్రామస్తులు